# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 153 పేజీలు : 8 వెల : రూ.2/- సోమవారం 29 జూన్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను

# పూర్తి చేస్తాం

## - మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

**నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్**

**రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన**

**కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ**



**నల్లగొండ,మన జనప్రగతి జూన్ 28:** 'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్బీసీ-డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ.1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో మిగతా2లో...

## ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

- బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిగికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్:'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 28:** పశ్చిమాసియా సంక్షభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళు తగ్గించాలని, ఇంధన మిగతా2లో...

## హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 28:** సౌదీ అరేబియాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దేశంలోని ప్రముఖ తీరప్రాంత పారిశ్రామిక నగరం 'రాస్ తానూరా' సమీపంలో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదానికి గురైన సదరు మిగతా2లో...

## తెలంగాణలోనూ వస్తాం

- పార్టీ కార్యాలయాలు.. భవిష్యత్ తరాల కేంద్రాలు: బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్
- శంషాబాద్‌లో బీజేపీ జిల్లా రూరల్ కార్యాలయం ప్రారంభం
- మరో ఎనిమిది జిల్లాల్లో వర్చువల్‌గా ప్రారంభం



**శంషాబాద్, మన జనప్రగతి జూన్ 28:** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన పద్ధతిలోనే తెలంగాణలో కూడా వస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. దీంతోపాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పార్టీ జిల్లా కార్యాలయాలను శంషాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలూ బీజేపీ మయం అయ్యాయని తెలిపారు. పార్టీ కార్యాలయాలు అంటే ఇటుక గోడలు కాదని, అది పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండి అభివృద్ధిలో కీలకంగా మారాలని సూచించారు. పార్టీ కార్యాలయాలు అంటే భవిష్యత్ తరాల కేంద్రాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి మిగతా2లో...



## పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అడుగుజాడల్లో నడుస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. పీవీ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి కవిత పూలమాలలేసి మిగతా2లో...

## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

**చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి**

**హైదరాబాద్ బోరబండలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ**



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 28:** పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం అని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ బోరబండలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ నవీన్ యాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా2లో...

## రాష్ట్రంలో విస్తారంగా వర్షం

**ఆదివారం 450 ప్రాంతాల్లో కురిసిన వాన**

**నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం**

**వచ్చే మూడ్రోజులు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన**


2లో

## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

- మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్రం
- 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత
- 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2లో


2లో

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం**

**జంతర్ మంతర్ వద్ద నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేసిన ఢిల్లీ పోలీసులు**

**ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో రైతు నాయకుల గృహ నిర్బంధం**

**తొమ్మిదో రోజుకు చేరిన సీజేపీ ఆందోళన**

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
29 - 06 - 2026

# ఎస్ఎల్ బీసీ – డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం**

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్దిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు.

**రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు**

రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు.

**మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం**

మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్ష?ళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

**వికారాబాద్, మన జనప్రగతి జూన్ 28:** బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష?్షడు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు.

2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరె డ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చా రు. మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 28:** వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌తో సహ పరీక్షా విధానంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జంతర్‌మం తర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష?ను ప్రారంభించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జూన్ 20 నుంచి ఆందోళన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళన ఆదివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొలుత వాంగ్‌చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సీజేపీ ప్రతినిధులు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం జంతర్ మంతర్ వద్దకు చేరుకుని రెండు నిమిషాల మౌనం పాటించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రారంభించారు. ఆయన దీక్ష?కు మద్దతుగావందలాది మంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. పలువురు రైతు నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ కు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లకు చెందిన పలువురు రైతు నాయకులను జంతర్ మంతర్ చేరుకోకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నారని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం మరువకముందే తాజాగా టెట్ పరీక్ష? పేపర్ లీక్ కారణంగా మహారాష్ట్ర టెట్ పరీక్షను రద్దు చేశారని, ఈ అవకతవకలపై జవాబుదారీతనం కోసం జరుగుతున్న నిరసనలో పాల్గొని మద్దతు తెలపాలని రైతులకు, విద్యార్థులకు, సంఘాలకు దీప్కే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య కేవలం ఒక పరీక్షకు మాత్రమే పరిమితం కాదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వాసంపై ఉన్న విస్తృత ఆందోళనలను ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసంపై తమకున్న తీవ్ర ఆందోళనలను తెలియజేయడమే తమ నిరసన లక్ష్యమని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ పోలీసులు నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేశారని అభిజీత్ ఆరోపించారు. ఈ విషయంపై ?అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినా నిరసన ప్రదేశంలో ప్రాథమిక సౌకర్యాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.

# సుప్రీం కొలీజియంలో హైదరాబాదీ సీనియర్ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 28:** సుప్రీంకోర్టు కొలీజియంలో న్యాయమూర్తి పిఎస్ నరసింహ సభ్యులు కానున్నారు. ఆదివారం జస్టిస్ జెకె మహేశ్వరి రిటైర్మెంట్‌తో కొలీజియంలో సభ్యులుగా సుప్రీంకోర్టులో ఐదవ సీనియర్ న్యాయమూర్తి నరసింహకు అవకాశం దక్కింది. ఈ బాధ్యతల్లో ఆయన 2028 మే 2వ తేదీ వరకూ ఉంటారని సుప్రీంకోర్టు అధికారిక కార్యాలయ వర్గాలు ఆదివారం తమ ప్రకటనలో తెలిపాయి. ఇప్పటి మార్పుల తరువాత కొలీజియంలో ఇకపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎంఎం సుంద్రేష్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తాజాగా చేరుతారు. కొలీజియంలో సభ్యుడు అయ్యే న్యాయమూర్తి నరసింహ 1963 మే మూడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది, నిజాం కాలేజీ విద్యార్థి అయిన నరసింహ ఢిల్లీ యూనివర్శిటీలో 1988లో క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

# ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

# హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్.. ప్రపంచంలోనే అతిపెద్ద సౌదీ చమురు దిగ్గజ సంస్థ అయిన 'సౌదీ అరామ్కో' కు చెందినదిగా అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# తెలంగాణలోనూ వస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రావడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్రాంతి విరామం లేకుండా రానున్న రోజుల్లో భోగాలను పక్కనపెట్టి త్యాగాలు చేసి పార్టీని అధికారంలో తీసుకురావడానికి రాష్ట్ర కమిటీ కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా రూరల్ పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి, చింతల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. తెలంగాణ నుంచి ప్రధానిగా ఎన్నికైన పీవీ ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని ఢిల్లీలో చాటారని కవిత ఈ సందర్భంగా కొనియాడారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, గౌరవాన్ని ఏనాడూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిమానులుగా కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ తాము క్షమించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారుల కోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, డిప్యూటీ డీఎంఅం డ్‌హెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విస్తారంగా వర్షం



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 28:** రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 450 రెయిన్‌గేజ్ సెంటర్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో అత్యధికంగా 8 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదైంది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో, మంగళవారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, బుధవారం నాడు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం పడే సూచనలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. టీజీడీపీఎస్ నివేదిక ప్రకారం అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు రావినూతల(ఖమ్మం) 8 సెంటీమీటర్లు, జానకంపేట(నిజామాబాద్) 7.8 సెంటీమీటర్లు, మాల్యాల్(జగిత్యాల) 7.78 సెంటీమీటర్లు, తాటికొండ(జనగాం) 7.6 సెంటీమీటర్లు, మోస్ర(నిజామాబాద్) 7.45 సెంటీమీటర్లు, సిరికొండ(నిజామాబాద్) 7.43 సెంటీమీటర్లు, తూంపల్లి(నిజామాబాద్) 7.33 సెంటీమీటర్లు

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
29 - 06 - 2026

# పోలియో రహిత ఏపీ లక్ష్యం: మంత్రి సవిత



**విజయవాడ మన జనప్రగతి జూన్ 28:–** రాష్ట్రంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. విజయవాడ మధురానగర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అయిదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మొబైల్ బూత్‌ల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో వ్యాక్సిన్ అందించి, ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్'లో ఓటర్లందరూ భాగస్వాములు కావాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 28:–** ఆదివారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం పూర్తి చేసేందుకు ప్రతి ఓటరు భాగస్వామి కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇందిరాగాంధీ మెమోరియల్ స్కూల్ సమీపంలో 100, 101, 102 పోలింగ్ బూత్‌ల పరిధిలో బిఎల్వోలు చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జేసి, కర్నూలు నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఓటరు సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను దశలవారీగా కాకుండా సాధ్యమైనంత వరకు ఒకే సందర్శనలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు అవసరమైన పత్రాలను వెంట తీసుకువస్తే ప్రక్రియ మరింత సులభంగా పూర్తవుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఆర్వో, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి పోలియో చుక్కలు తప్పనిసరి: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 28:–** జిల్లాలో 0 నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. ఆదివారం కర్నూలు నగరం ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 0–5 సంవత్సరాలలోపు చిన్నారులకు జాయింట్ కలెక్టర్ పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. 5 సం.లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1630 బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణంలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయుట కొరకు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలలో, ఎయిర్పోర్ట్ లలో 52 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా 33 మొబైల్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకవేళ ఎవరైనా ఈరోజు పోలియో చుక్కలు వేయించుకుని యెడల 29, 30 తేదీలలో డోర్ టు డోర్ వెళ్ళి మిస్ అయిన పిల్లలకు వైద్య బృందాలు పోలియో చుక్కలు వేసే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, కార్పొరేటర్ పద్మలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోండి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ మన జనప్రగతి జూన్ 28:–** ఖైరతాబాద్ డివిజన్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ బడా గణేష్ సమీపంలోని గజ్జలమ్మ ఆలయం పక్కన ఉన్న గజ్జలమ్మ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గాంధీనగర్ లోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించారు. సెంటర్ లో మౌలిక సదుపాయాలతో పాటు టీవీ, విద్యార్థుల తల్లిదండ్రులతో అంగన్వాడీ టీచర్ల కమ్యూనికేషన్ సదుపాయం కోసం మొబైల్ వంటి సదుపాయాలను కిషన్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు మానేకర్ చంద్రు బాబా పాల్గొన్నారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం తప్పనిసరిగా వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని అన్నారు.



# పోలియో రహిత సమాజం కోసం అందరి భాగస్వామ్యం అవసరం

- వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమం
- చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన డాక్టర్ దాసరి రవిశంకర్



**వేంపల్లి మన జనప్రగతి జూన్ 28:–**పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పులివెందుల జనసేన సీనియర్ నాయకుడు, పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడు డాక్టర్ దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి కుటుంబం ప్రభుత్వ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఉదయం నుంచే ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోలియో చుక్కలు వేయించుకున్నారు. వైద్యులు,నర్సులు,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వినతిపత్రం



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 28:–**అతిథి అధ్యాపకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అతిథి అధ్యాపకులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీని అతిథి అధ్యాపకులు కలిసి తమ సమస్యలను వివరించారు. లీప్ యాప్ హాజరు విధానం నుంచి అతిథి అధ్యాపకులకు మినహాయింపు కల్పించాలని, గంటల ప్రాతిపదికన కాకుండా నెలవారీ సమీకృత వేతనం (కన్సాలిడేటెడ్ పే) చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. అతిథి అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ అంజాద్ అలీ ఆధ్వర్యంలో చక్రాయపేట, వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన సతీష్ రెడ్డి, గంగయ్య, రాజమోహన్ రెడ్డి, సుధీర్, మమత, సుగుణ తదితరులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, అతిథి అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రిత్విక హత్య అమానుషం.. దోషులను కఠినంగా శిక్షించాలి

- లోపట్నుతలలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేతలు
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని బిజెపి డిమాండ్







**లింగాల మన జనప్రగతి జూన్ 28:–**లింగాల మండలం లోపట్నుతల గ్రామంలో చిన్నారి రిత్వికను అమానుషంగా హత్య చేసిన ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి,చట్ట ప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశి భూషణం రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం లోపట్నుతల గ్రామానికి చేరుకున్న వారు చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ...చిన్నారి రిత్విక హత్య అత్యంత దారుణమైన, హృదయ విదారక ఘటన అని పేర్కొన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించినప్పుడే సమాజంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. నిందితులను వేగంగా చట్టం ముందు నిలబెట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి విష్ణు, ఎస్టీ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, మహేష్, తిరుపాల్ రెడ్డి, యుగంధర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


# మానవత్వంతో సహాయం చేసేందుకే ఏర్పడిన మానవతా సేవా సంస్థ

## కడప మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు. సాంబశివారెడ్డి



**చెన్నూరు, మన జనప్రగతి, జూన్ 28:–** మానవత్వంతో ఎంతోమందికి సహాయం చేసేందుకే ఏర్పడిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అని కడప మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుడు. యోగి వేమన విశ్వవిద్యాలయం రిటైర్ ప్రధాన చార్యులు సాంబశివరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం చెన్నూరు రామాలయంలో చెన్నూరు మానవతా సంస్థ కొత్త కార్యవర్గ ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబశివరెడ్డి మాట్లాడుతూ సమస్త వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి సేవా దృక్పథంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకొచ్చి సేవలందించారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా 135 మానవతా సేవా సంస్థలు ఏర్పాటుచేసి 80 వేల మంది సభ్యులను రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే విధంగా చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు వాహనాలు ఏర్పాటు చేయాలని అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా 108 వాహనాలు ఏర్పాటు చేసేందుకు రామచంద్రారెడ్డి చేసిన సేవలు హర్షించదగ్గ విషయం అన్నారు. కడప నగరంలో మానవతా సేవా సంస్థ రాష్ట్రంలోని అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప మానవత సంస్థ సభ్యుడు సుబ్బరాయుడు. చెన్నూరు మానవతా సంస్థ సభ్యులు జి ఎన్ భాస్కర్ రెడ్డి జయ భరత్ రెడ్డి. ఎల్ సుబ్బారెడ్డి ఐ శివారెడ్డి వారి ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గ ఎంపిక జరిగింది చెన్నూరు మానవతా సేవా సంస్థ అధ్యక్షుడిగా రామాయణం అమర్నాథ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి ట్రెజరర్ గా సుబ్బారెడ్డి ఆవుల బసిరెడ్డి మరి కొంతమంది సభ్యులను ఎన్నుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొహర్రం



**పోరుమామిళ్ల మన జనప్రగతి జూన్ 28:–** పట్టణంలో మొహర్రం వేడుకలు (పీర్ల పండుగ) ఘనంగా ముగిశాయి. మత సామరస్యానికి, ఐక్యతకు, శాంతికి ప్రతీకగా చెప్పుకొనే పీర్ల పండుగను పోరుమామిళ్ల మండల ప్రజలు కుల, మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకున్నారు. మెయిన్ రోడ్ లోని లారీ ఆఫీస్ వద్ద నున్న పీర్లు, ఉద్దికట్ట,కోట ప్రాంతాలకు చెందిన పీర్లతోపాటు గుమ్మటాలను పుర వీధులగుండా ఊరేగించారు. పెద్దపులి వేషధారణ ప్రజలను ఆకట్టుకుంది. యువత పీర్ల ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సంవత్సరం గుర్రాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాదిమంది ప్రజలు పీర్లను దర్శించుకొని భక్తిని చాటుకోవడం జరిగింది. ఊరేగింపు అనంతరం పీర్లు నీట మునగడం జరిగింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా సీఐ హేమసుందర్ రావు, ఎస్ ఐ హనుమంతు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కాశినాయన, కలసపాడు, బి.కోడూరు ఎస్ ఐ లు కూడా బందోబస్తులో పాల్గొన్నారు. ప్రశాంతంగా మొహర్రం వేడుకలు ముగిశాయి.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ప్రభాకర్

**తల్లాడ, మన జనప్రగతి జూన్ 28:–** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని శాశ్వతంగా నిలువరించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ ల ద్వారా, అధికారిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు నిత్యం అవగాహన కల్పిస్తున్నారు ఈ క్రమంలోనే ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలు జరుగుచున్నవి. కావున మన గ్రామంలో కూడా ప్రజలు అప్పుడే పుట్టిన చంటి బిడ్డ మొదలు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు విధిగా, బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. వార్డు మెంబర్ గణేశుల ఆనందరా వు, గ్రామ వైద్యాధికారి, ఏఎన్ఎం, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మారెళ్ళ దేవేందర్, ఆశ కార్య కర్తలు, అంగన్వాడి సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
29 - 06 - 2026

## ఆలూరు ప్రభుత్వహాస్పిటల్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జివైకుంఠం జ్యోతి



**ఆలూరు మన జనప్రగతి జూన్ 28:-** ఆలూరు పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో చిన్నారుల ఆరోగ్యం పదిలం

### - 0-5 పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలి



**ఆదోని మన జనప్రగతి జూన్ 28:-** పోలియో లాంటి మహమ్మద్ నుండి చిన్నారులను కాపాడుకునేందుకు పోలియో చుక్కలు ఎంతో అవసరమని, పోలియో చుక్కలతో చిన్నారుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మండగిరి టిడిపి నాయకులు శ్రీనివాస్ ఆచారి అన్నారు. ఆదివారం జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా మండగిరి పాఠశాలలో చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ప్రతి తల్లితండ్రి తమ చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డిష్ ఈరన్న, డిష్ రవి, సంధ్యారాణి,ఏఎంఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 28:-** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.


## జనసేనలో పనిచేయాలనుకునే నాయకులు కార్యకర్తలు బయోడేటాలు సమర్పించాలి: కలప రవి



**పీలేరు, మన జనప్రగతి జూన్ 28:-**రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో జనసేన పార్టీ తరఫున పనిచేయాలని ఆసక్తి కలిగిన కార్యకర్తలు, నాయకులు తమ పూర్తి వివరాలతో కూడిన బయోడేటాలను సోమవారం నుండి రాజంపేట జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సమర్పించాలని పార్టీ నాయకత్వం కోరింది.పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ మరియు భవిష్యత్తు కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పంతో ఉన్న కార్యకర్తలు, నాయకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, పీలేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ అబ్జర్వర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనే నిబద్ధత కలిగిన ప్రతి ఒక్కరూ తమ బయోడేటాలను తప్పనిసరిగా సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదల వైద్యానికి ప్రభుత్వం భరోసా

### • 61 మందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 28:-** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 29వ విడతలో 61 మంది లబ్ధిదారులకు రూ.55.36 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రొద్దుటూరు నియోజకవర్గానికి అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైందని తెలిపారు. రాష్ట్రంలో చెక్కుల పంపిణీలో ప్రొద్దుటూరు నియోజకవర్గం 2, 3 స్థానాల్లో కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,302 మంది లబ్ధిదారులకు సుమారు రూ.11.34 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి అందించామని వెల్లడించారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుందని చెప్పారు. పేదల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టీడీపీ కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఈ.వి. సుధాకర్ రెడ్డి, టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

# 2న ఆలయ పున ప్రతిష్టాపన మహోత్సవం



**కాకినాడ మన జనప్రగతి జూన్ 28:-** కాకినాడ బీచ్ రోడ్ బాల వెంకటేశ్వర నగర్లో నిర్మించిన ఓం శ్రీరామ బాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం పున: ప్రతిష్టాపన కార్యక్రమ మహోత్సవం జూలై 2వ తేదీన ఉదయం 7గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ పితాని ఓం శ్రీ రామ బాల వెంకటేశ్వర స్వామి తెలిపారు. ఆదివారం ఆలయంలో వీటికి సంబంధించిన వివరాలను ట్రస్టీ వెంకటేశ్వర స్వామి వివరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ1962లో ఆలయ వ్యవస్థాపకులు తన మాతృమూర్తి పితాని సూరయ్యమ్మ మూడు ఆలయాలను ఆమె చేతుల మీదుగా ప్రతిష్టాపన చేశారన్నారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ద్వారా పున : ప్రతిష్టాపన మహోత్సవం చేశారన్నారు. అప్పటి నుండి భక్తుల ఆర్థిక సహాయంతో నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్మాణం పూర్తి కావడంతో తిరిగి పునః ప్రారంభించనున్నట్లు స్వామి చెప్పారు. ఈ కార్యక్రమంకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)లతో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించామని స్వామి చెప్పారు. ఆరోజున పలు కార్యక్రమాలను ఆగమ శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం సుబ్బారావు, అలమండ ప్రసాద్, అలమండ రమేష్, గుండు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఎస్.వి విద్యా మందిర్ మరో ముందడుగు



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 28:-** రాయచోటి కొత్తపేటలోని ఎస్.వి విద్యా మందిర్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైనిక్ స్కూల్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల కోచింగ్ స్కాలర్షిప్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పరీక్షకు దాదాపు 120 మంది విద్యార్థులు హాజరుకావడం విశేషం. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మరియు సెక్రటరీ డాక్టర్ ఎన్.నాగేంద్ర మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయాలు సాధించేలా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 20262027 విద్యా సంవత్సరం నుంచి సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ స్కాలర్షిప్ పరీక్షలో మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి 100% ఉచిత కోచింగ్, 4వ నుంచి 10వ స్థానం వరకు 50% ఫీజు రాయితీ, 11వ నుంచి 20వ స్థానం వరకు 25% ఫీజు రాయితీ అందించనున్నట్లు తెలిపారు. అలాగే మిగిలిన విద్యార్థులకు కూడా తక్కువ ఫీజుతో నాణ్యమైన కోచింగ్ అందించబడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందించడం ద్వారా సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు.ఈ కోచింగ్లో అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో వీక్లీ టెస్టులు, వ్యక్తిగత కౌన్సెలింగ్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, పబ్లిక్ స్పీకింగ్, సెమినార్లు, వ్యాసరచన, వ్యక్తిత్వ వికాసం, భగవద్గీత శ్లోకాల బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు, క్రీడలకు ప్రాధాన్యత వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నట్లు వివరించారు.“చదువుతో పాటు సంస్కారం విజయానికి బాట“ అనే లక్ష్యంతో విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని నిర్వాహకులు పేర్కొన్నారు.సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఎస్.వి విద్యా మందిర్ హై స్కూల్, కొత్తపేట, రాయచోటి ప్రిన్సిపాల్ను సంప్రదించి వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.

# పోలియో చుక్కలు వేసిన ఆమీర్ బాబు.




**కడప మన జనప్రగతి జూన్ 28:-** ప్రతిచిన్నారికి పోలియో చుక్కలు ఎంతో అవసరమని టిడిపి రాష్ట్ర మైనార్టీ నేత అమీర్ బాబు అన్నారు ఆదివారం నా పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా శాస్త్రి నగర్ -1 వద్ద ఉన్న మఠంలో ఏర్పాటు చేసిన పోలియో సెంటర్ లో ముఖ్యఅతిథిగా అమీర్ బాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు నాసర్. రాయల్ కరీం. ఆశా వర్కర్లు సావిత్రి. సల్మా. తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### • పల్స్ పోలియో బూత్లను పరిశీలించిన ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. గీత



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 28:-** దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. గీత అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు అర్బన్ పరిధిలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పలు పోలియో బూత్లను ఆమె ఆకస్మికంగా సందర్శించి కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది పనితీరు, బూత్లలో ఉన్న సౌకర్యాలు, హాజరు నమోదు విధానం, మందుల నిల్వ తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. బూత్లకు రాని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. డా. గీత మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి చిన్నారి ఆరోగ్య భద్రతకు అత్యంత కీలకమైనదని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో బూత్కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# కాప్స్ రాక్స్ ద్వారా 134 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత




**కాకినాడ మన జనప్రగతి జూన్ 28:-** గత పదేళ్ల నుంచి నిర్విరామంగా కాపు కులంలో నిరుపేద విద్యార్థులకు వాళ్ల చదువు నిమిత్తం ప్రతి సంవత్సరం ఇచ్చే ఉపకార వేతనాలను 2026కు గాను 134 మందికి 13 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఆదివారం శుభం కాపు కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2017లో కాపులకు మంచి చేయాలని ఉద్దేశంతో తలపెట్టి ప్రారంభించిన ఈ కాప్స్ రాక్స్ అనే పేరుతో ఒక ట్రస్టును ఏర్పాటు చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలోనూ అందిస్తున్నామన్నారు. కాపు కులంలో పుట్టి పేదలుగా ఉన్నవారికి ఏదో విధంగా సహాయం అందజేయాలని ఉద్దేశంతో ఈ కాపు రాక్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పనిచేస్తుందని కాపు రాక్స్ ట్రస్టు వ్యవస్థాపకుడు తెలంగాణలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి శివ భాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ ట్రస్టు దిన దిన అభివృద్ధి చెందుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ (టీ టైమ్ శ్రీను) మాట్లాడుతూ ఒక మంచి ఉద్దేశంతో తలపెట్టిన ఈ కాప్రాక్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చెందుతూ ముందుకు సాగాలని దానికి తన వంతు సహాయంగా ఎప్పుడు ఏమి కావాల్సిన ముందు ఉంటానన్నారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ పేరుకు కాపులు తప్ప ఆర్థికంగా చాలా ఘనపబడిన ఉన్నారని అటువంటి వారికి ఈ కాపు రాక్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చాలా ఉపయోగకరంగా ఉందని అన్నారు. కాప్రాక్స్ పేరుపై ఏర్పాటు చేసిన సోషల్ మీడియాలో ఎవరికి ఏ ఆపదన్న ఏమి కావాలన్నా నిమిషాల్లో స్పందిస్తున్న కాపులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో పెద్దిరెడ్డి శివ భాస్కర్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పుడు నుంచే తగిన ప్రాతినిధ్యం వహించి అందర్నీ కలుపుకుంటూ మరింత ఘనంగా నిర్వహిస్తానని సభకు వచ్చిన అందరికీ హామీ ఇచ్చారు. అనంతరం పెద్దిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కౌడ చైర్మన్ తలాటం సత్య, వాసిరెడ్డి ఏసుదాసు, డాక్టర్ చిట్ల కిరణ్, దుగ్గన బాబ్జి, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, పప్పుల మసేను, నల్ల పవన్, ఆదిత్య పాల్గొన్నారు.

# జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీపై ప్రొద్దుటూరు వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు!

### రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నేతల వినతి




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 28:-** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ చేసినట్లు పేర్కొంటున్న అసభ్యకర, అవమానకర, విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్సీపీ నాయకులు ఆదివారం ప్రొద్దుటూరు వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వన్టౌన్ పోలీస్ స్టేషన్కు చేరుకుని ఎస్పైని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, విద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు రాజకీయ విమర్శలు చేయడంలో హుందాతనాన్ని పాటించాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించకుండా సంబంధిత వ్యక్తిపై భారతీయ న్యాయ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.అలాగే విద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలు, సామాజిక విభేదాలు సృష్టించే అవకాశం ఉన్నందున పోలీసులు ఈ అంశాన్ని సీరియస్గా పరిగణించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కడప జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు మోడం సందీప్తో పాటు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
29 - 06 - 2026

# ఏటి గంగమ్మకు కూటమి నేతల ప్రత్యేక పూజలు


**అమ్మ వారిని దర్శించుకున్న బత్యాల, అతికారి**

**భాకరాపేట శివారులో అమ్మవారి ప్రతిష్ఠ అనంతరం ఘనంగా అన్నదాన కార్యక్రమం**



**సిద్ధవటం, మన జనప్రగతి, జూన్ 28:-** మండలంలోని భాకరాపేట శివారులో కొలువుదీరిన ఏటి గంగమ్మ అమ్మవారిని ఆదివారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన మండలి సభ్యులు బత్యాల చెంగల్ రాయుడు, రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ, టీడీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించగా, ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి యాటలు, కోళ్లను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో ఘనంగా అన్నదాన సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన కూటమి నాయకులకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చుతూ, తప్పెట్ల వాయిద్యాలతో ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందిన నాయకులకు అమ్మవారి ప్రతిమలను అందజేసి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజల భక్తి, ఐక్యతతో నిర్వహించిన అమ్మవారి ప్రతిష్ఠ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి, అసెంబ్లీ అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి రాటాల రామయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాష (బాబీ), మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, ఆడిటర్ శివానంద, పుత్తా బాలయ్య, ఎల్లయ్య, గూండ్ల నాగేంద్రబాబు, పసుపులేటి గంగయ్య, విజయ్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు శివాలపల్లెలో శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జ్యేష్ట శుద్ధ పౌర్ణమి అభిషేకాలు






**చెన్నూరు ,మన జన ప్రగతి, జూన్ ,28,-**చెన్నూరు మండలం శివాలపల్లి జింకల వంక ప్రక్కన వెలసినశ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం లో ఈ జేష్ట శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం ఉదయం ఏడు గంటలకు వేద పండితులు అర్చకులు కిరణ్ కుమార్ శర్మ వేదమంత్రాలు మధ్య స్వామి వారికి పంచామృత పంచాభిషేకము ఉభయ దాతలు శివాల పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఆదిమూలం లక్ష్మమ్మ వారి జ్ఞాపకార్థం ఆదిమూలం పెద్ద పుల్లయ్య వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా పూజలు నిర్వహించనున్నారు . ఇందుకోసం ఆలయ వ్యవస్థాపకులు పొట్టి పాటి ప్రతాపరెడ్డి ఏర్పాట్లు చేశారు.కావున భక్తదులెల్లరు స్వామి వారిని దర్శించుకొని. తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావలసిందిగా కోరుతున్నారుకోరిన కోరికలు తీర్చే శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఎవరైనా అభిషేకము చేయించుకోదలచిన  వారు ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పొట్టిపాటి ప్రతాప్ రెడ్డి గారిని లేదా అర్చక పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ శర్మ గారి నీ సంప్రదించాలని కోరారు.

# లయన్స్ క్లబ్స్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో నేత్రదానం



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూన్ 28:-** స్థానిక రాయచోటి బస్టాండ్ రోడ్డు సైదియా థియేటర్ వెనక సందులో  నందు నివసిస్తున్న పోలేపల్లి శ్రీరాములు ఆదివారం స్వర్గస్తులైనారు వారి కుమారుడు పోలేపల్లి శ్రీధర్ మరియు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఎల్వీ ప్రసాద్ వారి ఇన్ఫోసిస్ ఐ బ్యాంక్ మేనేజర్ రెడ్డి బాబు కి రెండు నేత్రాలు అందించడం జరిగిందని లయన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాద్ రెడ్డి తెలియజేశారుఈ సందర్భంగా లయన్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ లయన్ కొత్త సుదర్శన్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఇప్పటికీ దాదాపు 36 మంది నేత్ర దానాలు మరియు ఆరు హాస్పిటల్కు స్వర్గస్తులైన వారి బాడీలు (ల్యాబ్ కు) అందజేయడం జరిగిందని అలాగే ఈరోజు కూడా మరొకటి చేయడం జరిగిందని ఈ నేత్రదానం వల్ల చాలామంది కంటి చూపు లేని వారికి జీవితాంతం కంటిచూపు ప్రసాదించడం జరుగుతుందని అలాగే రాబోయే రోజుల్లో కూడా మీ కుటుంబాల్లో ఎవరైనా స్వర్గస్తులైనప్పుడు మాకు తెలియజేసిన వెంటనే మా ఫోన్ నెంబర్లు లయన్ కొత్త సుదర్శన్9848366706 లయన్ పి ఎస్ హరినాద్ రెడ్డి 9701078269 నెంబర్లకు తెలియజేయగలరు మేము వచ్చే నేత్రదానం ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు అలాగే ఈరోజు స్వర్గస్తులైన శ్రీరాములు కుమారుడు పోలేపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మా నాన్న నేత్రాల వల్ల ఇద్దరికీ చూపును ప్రసాదించడం మా బాధ్యతగా ఇంత కార్యక్రమం చేయడం జరిగినది తద్వారా ఇంకా దాతలు ముందుకు వచ్చి నేత్రదానం చేయవలసిందిగా కోరుతున్నాము అని తెలియజేశారు లయన్స్ క్లబ్ రాయచోట అధ్యక్షులు లయన్ శ్యామ్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ద్వారా చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే మీ ఇంటిలో కానీ మీ చుట్టుపక్కల మీకు తెలిసిన వారు ఎవరైనా చనిపోయినప్పుడు మాకు తెలియజేసిన యెడల మేము నేత్రదానం చేయడానికి సహాయ సహకారాలు అందిస్తాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలేపల్లి శ్రీధర్ కుటుంబ సభ్యులు మంజునాథ్ నాగమణి తదితరులు పాల్గొనడం జరిగింది

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి చిన్నారికి చుక్కలు వేయించాలి

**● మండలంలో విస్తృతంగా పల్స్ పోలియో కార్యక్రమం**



**సిద్ధవటం, మన జనప్రగతి, ఫిబ్రవరి 28:-** మండల వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా భాకరాపేట సమీపంలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయం యూనిట్ వైద్యశాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాలయం కమాండెంట్ ఆనందరెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఆనందరెడ్డి మాట్లాడుతూ పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పటాలయం పరిధిలో నివాసముంటున్న సిబ్బంది కుటుంబాలకు చెందిన 25 మంది చిన్నారులకు ఇప్పటికే పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు. అలాగే చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులను గుర్తించి 100 మందికి పైగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జలుబు, దగ్గు, ఆయాసం వంటి సాధారణ అనారోగ్య లక్షణాలు ఉన్న పిల్లలు కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవచ్చని, ప్రతి చిన్నారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ పి. సుదర్శన్ రెడ్డి, అంగన్వాడీ సిబ్బంది, ఏపీఎస్పీ పటాలయం పోలీసులు పాల్గొన్నారు.

# పులివెందులలో అసంపూర్తి ప్రాజెక్టుకు మోక్షం

**రూ.20 లక్షలతో అంకెవానిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ**

**అంకెవానిపల్లి లిఫ్ట్ స్కీమ్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 28:-**చాలా రోజులుగా అసంపూర్తిగా ఉండిపోయిన పులివెందుల బ్రాంచ్ కెనాల్ పరిధిలోని బలాపనూరు డిస్ట్రిబ్యూటరీకి చెందిన అంకెవానిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు ఎట్టకేలకు మోక్షం లభించింది.స్థానిక రైతుల సుదీర్ఘ నిరీక్షణను వారి కోరికను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదివారం ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు.రైతుల సాగునీటి కష్టాలను తీర్చేందుకు బీటెక్ రవి ప్రత్యేక చొరవ తీసుకుని,సుమారు 20 లక్షల రూపాయల సొంత నిధులను వెచ్చించి, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయించి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను వాడుకలోకి తీసుకువచ్చారు.ఈ ప్రాజెక్టు ప్రారంభం కావడంతో అంకెవానిపల్లి మరియు కామసముద్రం గ్రామాల పరిధిలోని సుమారు 250 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది.ఈ స్కీమ్ ద్వారా ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయి.నీరు లేక ఎండిపోయే స్థితికి చేరిన రైతుల అరటి,చీని (బత్తాయి) తదితర పండ్లతోటలను కాపాడుకోవడానికి మరియు నిలబెట్టుకోవడానికి ఈ ప్రాజెక్టు ఎంతో మేలు చేకూరుస్తుందని స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రాజెక్టును పూర్తి చేసిన బీటెక్ రవి కి ఈ సందర్భంగా రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ సంజీవ రెడ్డి,లింగాల మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు కూటమి పార్టీల ముఖ్య నాయకులు,నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు మరియు స్థానిక రైతాంగం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

**రాయచోటి బ్యూరో మన జన ప్రగతి జూన్ 28:-** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు,సుండుపల్లె,వీరబల్లి,యర్రావారిపాలెం, కేవీపల్లి,కలకడ,కలికిరి, పీలేరు,గుర్రంకొండ,పెద్దమండెం,ఎన్.పి.కుంట,చక్రాయపేట,కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత,ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి కంటి రోగులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,న్యాయవాది గాలివీటి పవనిశ్ రెడ్డి,లయన్ వెంకట్రామిరెడ్డి,లయన్ సిద్ధారెడ్డి,లయన్ రామచంద్రారెడ్డి,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మిఠాయిగిరి మహమ్మద్ ఖాసిం,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆత్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొండమాచుపల్లెలో పల్స్ పోలియో కార్యక్రమం

**- చిన్నారులకు పోలియో చుక్కలు వేయించిన వైద్య సిబ్బంది  పాల్గొన్న మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి**



**ఒంటిమిట్ట, మన జనప్రగతి, జూన్ 28:-** మండలంలోని కొండమాచుపల్లె గ్రామ పంచాయతీలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలోని చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాశ్వతంగా పోలియో నిర్మూలనే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్బాషా**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జన ప్రగతి జూన్ 28:-** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్నదే చంద్రబాబు నాయుడు ధ్యేయమని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక శారద ఎయిడెడ్ పాఠశాల నందు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుచేసిన పోలియో కేంద్రంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి  ఆదేశాలతో ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు పోలియో చుక్కలు గాజుల ఖాదర్ భాష వేయడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ...రాష్ట్రంలో 49.90 లక్షల పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయుటకు 29.90 లక్షల పోలియో కేంద్రాలను తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని 1.39 లక్షల సిబ్బంది నీపోలియో డ్రాప్స్ వేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసుకొని పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు

# అన్నమయ్య జిల్లా నుంచి హిమాలయన్ వుడ్ బ్యాడ్జ్ అర్హత సాధించిన ఇద్దరు గైడ్ కెప్టెన్లు

**- భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్, అన్నమయ్య జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి**



**అన్నమయ్య జిల్లా మన జనప్రగతి జూన్ 28:** భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్‌లో అత్యున్నత శిక్షణా అర్హతల్లో ఒకటైన హిమాలయన్ వుడ్ బ్యాడ్జ్ (Himalayan Wood Badge ` HWB) క్వాలిఫైయింగ్ సర్టిఫికెట్లను అన్నమయ్య జిల్లా నుంచి ఇద్దరు గైడ్ కెప్టెన్లు సాధించడం జిల్లాకు గర్వకారణమని భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్, అన్నమయ్య జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ జాతీయ ప్రధాన కార్యాలయం, న్యూఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ (గైడ్స్) కుముద్ మెహ్రా హిమాలయన్ వుడ్ బ్యాడ్జ్ క్వాలిఫైయింగ్ ఫలితాలను ప్రకటించారని ఆయన తెలిపారు.సుండుపల్లి మండలం జి. రెడ్డివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శ్రీమతి తుడిమెళ్ల సుజాత, అలాగే లక్కిరెడ్డిపల్లి మండలం మోడల్ స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శ్రీమతి ఎస్. శివలీల హిమాలయన్ వుడ్ బ్యాడ్జ్ క్వాలిఫైయింగ్ సర్టిఫికెట్లకు అర్హత సాధించినట్లు తెలిపారు.మధ్యప్రదేశ్ రాష్ట్రం  పశ్చిమఢ్రిలో మే నెల 15 నుంచి 21వ తేదీ వరకు జరిగిన హిమాలయ వుడ్ బ్యాడ్జ్ కోర్సు శిక్షణలో పాల్గొని వారు ఈ ఘనత సాధించారన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ అన్నమయ్య జిల్లా చీఫ్ కమిషనర్ డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం ఇద్దరు గైడ్ కెప్టెన్లను హృదయపూర్వకంగా అభినందించారు. వారు సాధించిన ఈ ఘనత జిల్లాలో స్కౌటింగ్‌గైడింగ్ ఉద్యమానికి మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అన్నమయ్య: విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూన్ 28:-** అన్నమయ్య జిల్లాలో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం మదనపల్లె కలెక్టరేట్‌లో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్, ICDS, నైపుణ్యాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయుల సర్దుబాటు, తాగునీటి నాణ్యత, మధ్యాహ్న భోజనం పరిశుభ్రత, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, అంగనవాడీ సేవల మెరుగుదలపై పలు సూచనలు చేశారు. అలాగే జిల్లాలో జాబ్ మేళాలు, నైపుణ్యం పోర్టల్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి రెండు చుక్కలు తప్పనిసరి



**తిరుపతి, మన జనప్రగతి జూన్ 28:-** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. తిరుపతిలోని ఎంఆర్ పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ, భారత్ పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినా, ఇతర దేశాల్లో వైరస్ ప్రభావం కొనసాగుతున్నందున అప్రమత్తత అవసరమన్నారు. రాష్ట్రంలో 49 లక్షల మంది చిన్నారులకు 29 వేల బూత్‌లు, 1,144 మొబైల్ ట్రాన్సిట్ బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, తిరుపతి జిల్లాలో 2,59,843 మంది చిన్నారులకు మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు బూత్‌లకు రాని పిల్లలకు ఇంటింటికీ వెళ్లి వ్యాక్సిన్ అందజేస్తామని చెప్పారు.ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.

# ప్రతి పోలియో చుక్క చిన్నారి భవితకు భరోసా



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 28:-** చిన్నారులకు వేసే ప్రతి పోలియో చుక్క వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని, వారికి భవిష్యత్తులో అంగవైకల్యం రాకుండా ఈ పోలియో చుక్క కాపాడుతుందని, ప్రతి తల్లిదండ్రి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, అట్ల ప్రమోద్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారం పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో చిన్నారులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయించారు. పోలియో చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం చేయకుండా కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాఘవ నాయుడు, సుజాత, శ్రీరాములు, ఎంపిహెచ్ఓ సాయిబాబా, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

## ● రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి బ్యూరో మన జనప్రగతి జూన్ 28:-** చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.దేశ వ్యాప్తంగా జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల విలేజ్ హెల్త్ సెంటర్ పరిధిలోని అనుంపల్లె మండల ప్రాథమిక పాఠశాలలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహత దేశంగా మార్చడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని,రాష్ట్రంలో ఏ ఒక్క చిన్నారి పోలియో బారిన పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో పోలియో రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు అధికారులకు కృషి చేస్తున్నారని చెప్పారు.తల్లిదండ్రులు కూడా 0 నుండి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి,పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి,యం.యల్.హెచ్ పి.శిరీషా,ఆశా కార్యకర్త యస్.లత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీలో శివాజీ విగ్రహానికి భూమి పూజ



**పటాన్ చెరువు మన జనప్రగతి జూన్ 28:-** నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు మరియు ప్రజా పరిపాలనలో ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సప్పన్నదేవ్, శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నర బిక్షపతి, పృథ్వీరాజ్, మాజీ వార్డు కమిటీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విగ్రహ స్థాపనతో ఆల్విన్ కాలనీ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు శివాజీ మహారాజ్ స్ఫూర్తి భావితరాలకు చేరువవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులను ప్రజాప్రతినిధులు అభినందించారు.

# రామచంద్రపురంలో పల్స్ పోలియో సందడి

## - చిన్నారులకు చుక్కలు వేసిన బూరుగడ్డ పుష్పనగేష్



**పటాన్ చెరువు మన జనప్రగతి జూన్ 28:-** పల్స్ పోలియో నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీలోని సండే మార్కెట్ సమీప ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పిహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ చిన్నారులను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, మహిళలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో రహిత సమాజం నిర్మిద్దాం: డాక్టర్ రవీంద్ర రెడ్డి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 28:-** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పులివెందులలో చిన్నారులకు శ్రీనివాస అభ్యుదయ పాఠశాలలో పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రముఖ రామతులశమ్మ నర్సింగ్ హోమ్ చిన్నపిల్లల వైద్య నిపుణులు మరియు నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరం. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది" అని తెలిపారు.ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, కార్యక్రమాన్నిఅ విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణానికి మనందరి బాధ్యత" అని డాక్టర్ రవీంద్ర రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు అందజేశారు.

# బొమ్మనహల్ మండలంలో విజయవంతంగా పల్స్ పోలియో

## - నిండు జీవితానికి రెండు చుక్కలతో పల్స్ పోలియోకు శ్రీకారం



**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 28:-** మండలంలోని శ్రీధరఘట్ట, దర్గా హోన్నూరు, బొమ్మనహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల సీనియర్ నాయకులు,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు కలిసి..05 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ..పల్స్ పోలియో అనేది శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదకరమైన వైరస్ వ్యాధి అని తెలిపారు.పిల్లలను పోలియో బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం నిర్వహించే ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని,పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో నిర్మూలనలో భాగంగా"నిండు జీవితానికి రెండు చుక్కలు"లో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలని ఎక్కడ కూడ ఏఒక్క చిన్నారి కూడా మిగలకుండా అందరికీ చుక్కలు వేయిస్తేనే పోలియో రహిత సమాజం సాధ్యమవుతుందని,కొత్తపల్లి మల్లికార్జున తెలిపారు,అదేవిదంగా వైద్యాధికారులు మాట్లాడుతూ..దర్గా హోన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 1,943 మంది చిన్నారులకు గాను 1,894 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసుకున్నట్లు వైద్యాధికారులు డాక్టర్ రఫియా సుల్తానా,డాక్టర్ అయిషా అంజుమ్ తెలిపారు, మరియు శ్రీధరఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 1,441 మంది చిన్నారులకు గాను 1,374 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసుకున్నట్లు వైద్యాధికారులు డాక్టర్ గీతా భార్గవి,డాక్టర్ కుమార్ రాజా, మరియు బొమ్మనహల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2559 మంది చిన్నారులకు గాను 2600 మందికి పోలియో చుక్కలు వేసుకున్నట్లు,డాక్టర్ చల్లా శ్రీలక్ష్మి డాక్టర్ వినీత,తెలియజేశారు. మిగిలిన చిన్నారులకు కూడా ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్దేహాల్ సొసైటీ చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, మండల ఎంపీపీ ముల్లంగి నాగమణి,నారాయణస్వామి, కొత్తపల్లి మహేంద్ర,మండల కన్వీనర్ కే.మల్లన్న,గోవిందవాడ వన్నూరుస్వామి గౌడ్,కావలి వేమన్న,చెవుల వన్నూరుస్వామి, బలరాంరెడ్డి,కేశవరెడ్డి, హనుమంతరాయ,బసప్ప,కేసప్ప, హెచ్.ఆనంద్,వి.యల్.రామాంజనేయులు,సంగప్ప,నవీన్, సైకిల్ షాప్ హనుమంతు,సోల్లాపురం బాబు,తిప్పేస్వామి,సాగర రవిచంద్ర,బొంబాయ్ ఈరన్న, ఖాషింవలి,కందేపల్లి,ఏర్రిస్వామి లేపాక్షి,రామస్వామి,దివాకర్,చంద్రచెన్నప్ప,మరియు వైద్యాధికారులు డాక్టర్ గీతా భార్గవి,డాక్టర్ కుమార్ రాజా, డాక్టర్ రఫియా సుల్తానా, డాక్టర్ అయిషా అంజుమ్,డాక్టర్ చల్లా శ్రీలక్ష్మి,డాక్టర్ వినిత, మరియు ఎమ్.ఎల్.హెచ్.పిలు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు,నాయకులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిగాచి ఇండస్ట్రీస్ ప్రమాద బాధితులకు పూర్తి న్యాయం చేయాలి

## - కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి మెట్టు శ్రీధర్ విజ్ఞప్తి



**పటాన్ చెరువు మన జనప్రగతి జూన్ 28:-** 2025 జూన్ 30న సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన ఘోర పారిశ్రామిక ప్రమాదానికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా, బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ శ్రీ జి. కిషన్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించినట్లు నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ తెలిపారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1 కోటి నష్టపరిహారం పూర్తిగా అందేలా తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, ఇంకా చెల్లించాల్సిన మిగిలిన పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. అలాగే గాయపడిన బాధితులకు సమగ్ర పునరావాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రమాదానికి దారితీసిన భద్రతా లోపాలు, తనిఖీలలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పారిశ్రామిక భద్రతా నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయడంతో పాటు, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలును పటిష్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం, బాధ్యులపై చర్యలు, బాధితుల గౌరవప్రదమైన పునరావాసం కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మెట్టు శ్రీధర్ విజ్ఞప్తి చేశారు పూర్తి సమాచారంతో తమ కార్యాలయాన్ని మరొకసారి సంప్రదించాలని వారు కోరడం జరిగింది

# పోలియో చుక్కలు పనితీరును పరిశీలించిన రాష్ట్ర ఎన్‌పిసిబి సంయుక్త సంచాలకులు డాక్టర్ బి సునీల్ కుమార్ నాయక్



**చెన్నూరు మన జనప్రగతి జూన్ 28:-** చెన్నూరు మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో పనితీరును రాష్ట్ర ఎన్ పి సి బి సంయుక్త సంచాలకులు నోడల్ అధికారి డాక్టర్ బి సునీల్ కుమార్ నాయక్ పరిశీలించారు చెన్నూరు మండలం ఉప్పరపల్లి హెల్త్ సెంటర్లో పోలియో చుక్కలు పనితీరును పరిశీలించడమే కాకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు .ఎంతమంది ఉన్నారు రికార్డులు పరిశీలించారు .డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి డాక్టర్ వీరేంద్ర సింగ్ కేంద్రాలు పరిశీలించిన వారిలో ఉన్నారు ఉదయం 6 గంటలకు పిల్లల తల్లులు పల్స్ పోలియో కేంద్రాలకు చేరుకున్నారు వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పోలియో కేంద్రాల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కలదిన్నెలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**వైద్యాధికారులు డాక్టర్ పి. ఓబులేసు, డాక్టర్ పి. కావ్య మాధురి**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 28:–** చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని వైద్యాధికారులు డాక్టర్ పి. ఓబులేసు, డాక్టర్ పి. కావ్య మాధురి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏడు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు చెందిన గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అల్లాడుపల్లె ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో బద్వేలు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ పి. ఓబులేసు అన్ని పోలియో కేంద్రాలను స్వయంగా పర్యవేక్షిస్తూ, కుందూ నది పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికుల చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయించారు. అలాగే డాక్టర్ పి. కావ్య మాధురి ఎన్. అనంతపురం, ఎన్. ఒబాయపల్లె పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య ఎనిమిది పోలియో కేంద్రాలను పర్యవేక్షిస్తూ ఎక్కడా సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం చేసినట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు ప్రసాద్, భవానీ, రూట్ సూపర్‌వైజర్లుగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు కీర్తి, పర్వాట్ అంజుం, రాజరాజేశ్వరి, సుమలత, శివమ్మ, ఉషా, నీలావతి, ఏఎన్ఎంలు ఆరోగ్య మేరీ, లక్ష్మీ, కీర్తిదాయనీ, చంద్రకళ, శశిరాణి, అంజనమ్మ, సింధు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువ స్పందన ఆధ్వర్యంలో "కంటి అద్దాలు" అందజేత!




**పత్తికొండ మన జన ప్రగతి జూన్ 28:–** తేదీకంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఆదివారం పత్తికొండ యువ స్పందన స్టడీ హాల్ యందు సొసైటీ ఆధ్వర్యంలో బార్ సోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ మధుబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి జిలాన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్, శాంతి మరియు చెన్నై శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల వారి సహకారంతో ఏప్రిల్ 30 తేదీ నుండి మే 9వ తేదీ వరకు దాదాపు పది రోజులపాటు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 820 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా, వీరిలో కంటి శుక్ల (పొర) ఉన్న 91 మందికి కంటి ఆపరేషన్లు చేశారని పేర్కొన్నారు. జిల్లాలో వెనుకబడిన పత్తికొండ ప్రాంతంలో ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని యువ స్పందన సొసైటీ సభ్యులు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని, ముందు సొసైటీ నిర్వహించే సేవా కార్యక్రమాలకు మా వంతు సహాయ, సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. అనంతరం 58 మందికి కంటి అద్దాలను అందజేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు,సభ్యులు మధుబాబు, గిరీష్, రాజేశ్వరి , వీరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ రంతు భాష సేవలు ఆదర్శనీయం

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రశంసలు**

**కళాశాలకు హాస్టల్ మంజూరుకు కృషి చేస్తానని హామీ**

**చక్రాయపేట మన జనప్రగతి జూన్ 28:–**చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ పొందుతున్న షేక్ రంతు భాష విద్యా సేవలు ఆదర్శనీయమని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కొనియాడారు. ఆదివారం రాచరాయ వీరభద్రస్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, 2014లో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన రంతు భాష కళాశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ప్రజాప్రతినిధులు, దాతలు, స్థానిక ప్రజలను సమన్వయం చేసుకుంటూ కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలోనూ, విద్యార్థుల నమోదు సంఖ్య పెంచడంలోనూ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. స్థానికంగా నివసిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం పూర్తి సమయాన్ని వెచ్చించడం ఆయన సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కళాశాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహం (హాస్టల్) ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. అలాగే కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర, వీరభద్రస్వామి దేవస్థానాల చైర్మన్ మోపురి రామాంజనేయరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయ ప్రసాద్, అన్నమయ్య జిల్లా డీఐఈఓ రవి, పులివెందుల, కడప, గండి గురుకుల కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీనివాసులు, సూర్యరావు, దివాకర్ రెడ్డి, సురేంద్రబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల జిల్లా సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కొలిమల్ల జీవీటీ వెంకటసుబ్బయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# అందరికీ అందుబాటులో మెడిస్ జనరిక్ మెడికల్ షాపు



**కడప మన జనప్రగతి జూన్ 28:–** కడప నగరంలో మద్రాస్ రోడ్డు నందుఅమరస్వామి కాంప్లెక్స్ లో జన్విస్ రెమెడీస్(ఐ) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో కడప నగరంలో రెండో షాపు ఇక్కడ నెలకొల్పడం జరిగిందని ప్రొప్రైటర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ మా షాపు యొక్క ప్రత్యేకత ఏమిటంటే ప్రతి ఒక్క మెడిసిన్ పైన 30% నుండి 80% వరకు అన్ని రకాల జబ్బులు సంబంధించి మందులు డిస్కౌంట్ ఇవ్వబడునని వారు తెలిపారు. కడప లో ఎక్కడా లేనివిధంగా మా షాపు నందు ఇటువంటి అవకాశం కల్పించామని కడప నగరంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కూడా ఆయన కడప ప్రజలను కోరారు. ఇంతటి అవకాశం కడపలో ప్రజలకు రావడం చాలా ఆనందకరంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ షాప్ కు డైరెక్టా పూనే హెడ్ కంపెనీ నుంచి నేరుగా షాపులకు పంపించడం జరుగుతుంది కాబట్టే మేము ఇటువంటి డిస్కౌంట్ ఇవ్వగలుగుతున్నామని వారు తెలిపారు. ఎందుకంటే ఫ్యాక్టరీ నుంచి నేరుగా షాపులకు పంపించడం వలన మధ్యలో డిస్ట్రిబ్యూటర్లు డీలర్లు స్టాక్ ఇష్టలు సూపర్ స్టార్ స్టాకిస్ట్ లు లేనందువల్ల మేము ఇంతటి భారీ డిస్కౌంట్ ఇవ్వగలుగుతున్నామని ప్రొప్రైటర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కడప నగరంలో మరిన్ని షాపులు బ్రాంచెస్ లు రాబోతున్నాయని ఇది కడప ప్రజలకు సువర్ణ అవకాశమని తెలిపారు తెలిపారు. కడప జిల్లాలోని ప్రజలందరూ ఇటువంటి షాపులకు వచ్చి మమ్ములను ఎంతో ఉత్సాహపరచాలని ఇటువంటి షాపులు పేద బడుగు బలహీనవర్గాల మధ్యతరగతి ప్రజలందరికీ కూడా అందుబాటు ధరల్లో మందులు ఈ మా బ్రాంచెస్ నందు లభించడం అందరికీ శుభపరిణామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలకృష్ణారెడ్డి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్( జన్విస్ రెమిడి ) పెరుమళ్ళ శివకుమార్ కడప రీజనల్ హెడ్ పి.స్వర్ణకళ ప్రొప్రైటర్ రాజశేఖర్ రెడ్డి, కె. తేజ మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు సహచరులు శ్రేయోభిలాషులు మిత్రులు అందరూ పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయండి



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 28:–** టీడీపీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా తెదేపా అధ్యక్షుడు చదివిపిరాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన్ను వేంపల్లి చెందిన తెదేపా నేత దిల్ మాంగే దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి కడపలో కలిసి పలు విషయాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లా భావించి ముందుకెళ్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పరపతి పెరిగేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిని కోరారు. పులివెందుల ప్రాంతంలో తెదేపా అభివృద్ధికి టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బీటెక్ రవి సారథ్యంలో వేంపల్లి మండలంలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు

**- రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్**




**వేంపల్లె మన జనప్రగతి జూన్ 28 :–** చిన్నారుల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు చాలని, పోలియో రహిత సమాజానికి తల్లిదండ్రులు సహకరించాలని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ పేర్కొన్నారు. వేంపల్లె లోనిపుల్లయ్య తోటలో ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో బృహత్తరమైనదన్నారు. చిన్నారులు పోలియో బారిన పడకుండా ఈ చుక్కలు కాపాడతాయన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంకా రెండు రోజులు పాటు ప్రతి ఇల్లు తిరిగి ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పకుండా ఈ చుక్కలు వేయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెదేపా నేతలు డాక్టర్ కరిముల్లా, డీలర్ శివయ్య,సిహెచ్ఓ శంకరమ్మ, ఏఎన్ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యలపై పోరాటానికి గుర్తింపుగా ఎఐఎస్ఎఫ్ కడప జిల్లా కార్యదర్శిగా బత్తల అరుణ్



**తొండూరు, మన జనప్రగతి జూన్ 28:–** మండల పరిధిలోని భద్రంపల్లి గ్రామానికి చెందిన బత్తల అరుణ్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) కడప జిల్లా నూతన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలు, ప్రభుత్వ విద్య బలోపేతం వంటి అంశాలపై పలు ఉద్యమాలు చేపట్టిన అరుణ్‌కు ఈ బాధ్యతలు ఆయన సేవలకు పలువురు గుర్తించి బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బత్తల అరుణ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తానని తెలిపారు. ఆయన ఎన్నికపై సంఘం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, యువత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మాధవరం చెక్‌పోస్ట్ సమీపంలో రోడ్డు ప్రమాదం

**దంపతులకు గాయాలు**

**108 వాహనంలో రిమ్స్ తరలించిన స్థానికులు**




**సిద్ధవటం, మన జనప్రగతి, జూన్ 28:–** కడపచెన్నై జాతీయ రహదారిపై ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం చెక్‌పోస్ట్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయపడ్డారు. కడప నగరం బుడ్డాయిపల్లెకు చెందిన రాధా, మనీ దంపతులు నందలూరు శ్రీ సోమనాథ స్వామి ఆలయ దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా, కడప నుంచి తిరుపతి వైపు వెళ్తున్న కారు వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వారిని 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న హైవే పెట్రోల్ పోలీసులు విచారణ చేపట్టారు. ఢీకొన్న కారు ఆచూకీ కోసం గాలింపు చేపట్టడంతో పాటు ద్విచక్ర వాహనాన్ని ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ వేడుకలు





**పతికొండ మన జనప్రగతి జూన్ 28:–** మొహరం పండగ పర్వదినాన్ని కొన్ని గ్రామాల్లో ఒకరోజు ఆలస్యంగా నిర్వహించుకుంటున్నారు. ఆదివారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చక్రాల గ్రామంలో మొహరం పండుగ సంబరాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ గ్రామంలో వెలసిన పెద్ద ఖాసీం స్వామి, మధ్యాహ్నమయ్య స్వామి, లాల్ స్వామి తదితర పీర్లకు గ్రామంలో ప్రజలు పూజలు నిర్వహించారు. కులమతాలకతీతంగా స్వామివారిని పూజించారు. మరికొందరు భక్తులు తమ మోక్కులను చెల్లించుకున్నారు. గ్రామంలో ఎలాంటి అమాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రతాచార్యులు చేపట్టారు.

# ప్రతి చిన్నారికి రెండు చుక్కలు

**- సీఐటీయూ మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర**



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 28 :–** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆదివారం పత్తికొండలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను సీఐటీయూ మండల అధ్యక్షుడు ఎం. రవిచంద్ర సందర్శించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అభినందించి, తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎం. రవిచంద్ర మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. గతంలో చుక్కలు వేసినా, ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో మళ్లీ తప్పనిసరిగా వేయించాలని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత భారతదేశ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. "రెండు చుక్కలు జీవితాంతం రక్షణ" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

**యర్రబోయినపల్లి సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు**

**పల్స్ పోలియో కార్యక్రమంలో స్వయంగా చిన్నారులకు చుక్కలు వేసి అవగాహన కల్పించిన సర్పంచ్**





**కల్లూరు, మన జనప్రగతి జూన్ 28:**మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించి, తల్లిదండ్రులకు పోలియో నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. యర్రబోయినపల్లి గ్రామాన్ని పోలియో రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో నిరాశ్రయులకు బట్టల పంపిణీ






**సిరిసిల్ల మన జనప్రగతి జూన్ 28:**
రాజన్న సిరిసిల్ల జిల్లా యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని దేవాలయం చెరువు వెనుక భాగంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరాశ్రయులకు ఆదివారం బట్టలు పంపిణీ చేశారు. కొంతమంది దాతలు తమకు అవసరం లేని, కానీ ఉపయోగించదగిన దుస్తులను ఫౌండేషన్‌కు అందజేయగా, వాటిని నిరాశ్రయులు, వృద్ధులు, చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి పాల్గొని, సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు అవసరం లేని ఉపయోగకరమైన వస్తువులను అవసరమైన వారికి అందించి మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. నిరాశ్రయులకు అవసరమైన సహాయం అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విజయలక్ష్మిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**ధైర్యం చెబుతూ ఆరోగ్య పరిస్థితిపై ఆరా....**

**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**



**కల్లూరు, మన జనప్రగతి జూన్ 28:**మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పసుమర్తి వెంకయ్య సతీమణి పసుమర్తి విజయలక్ష్మిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆమెకు ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నూరు సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పాలేపు రామారావు, చెన్నూరు గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, గ్రామ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించడం పట్ల కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# 50వ డివిజన్‌లో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం..

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు**





**కరీంనగర్ టౌన్ మన జనప్రగతి జూన్ 28:** కరీంనగర్ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత ఘనంగా విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు పాల్గొని, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు "పోలియో చుక్కలు వేయించడం అనేది ప్రతి తల్లిదండ్రుడి బాధ్యత అని, 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో వ్యాధులు దరిచేరే అవకాశం ఉండదన్నారు, స్థానికులు తమ చిన్నారులను ఉత్సాహంగా పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి, చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హర్యాతండాలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

**ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ పిలుపు**



**రఘునాథపాలెం, మన జనప్రగతి జూన్ 28:** రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వాతి గారు, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ గారు ప్రారంభించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో వ్యాధి నిర్మూలనలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆశ కార్య కర్త కె. సుజాత, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ ప్రసాద్, అజిమిరా శ్రీను, బానోత్ ప్రసాద్, మాలోత్ రాజా, భూక్యా రాజా, బానోత్ రామ్‌లాల్, బానోత్ మంగి తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన అడుగు" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# చిన్నారుల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్....

**చెన్నూరులో పల్స్ పోలియోకు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు శ్రీకారం**

**స్వయంగా పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన సర్పంచ్**



**కల్లూరు, మన జనప్రగతి జూన్ 28:**మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు స్వయంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత కాలనీలు: కాలనీ ఏర్పడి 50 ఏళ్లైనా తప్పని డ్రైనేజీ కష్టాలు



**రామన్నపేట మన జనప్రగతి జూన్ 28:** దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్నా, దళిత కాలనీలు మాత్రం నేటికీ కనీస మౌలిక వసతులకు నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీలలో సర్వే నిర్వహించి పలు సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కాలనీలు ఏర్పడి దాదాపు 50 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఇక్కడ సరైన డ్రైనేజీ (మురుగునీటి పారుదల) వ్యవస్థ లేకపోవడం స్థానిక ప్రజల దుర్భర స్థితికి అద్దం పడుతోందని సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరంతా వీధుల్లోనే నిలిచిపోతోందని దీంతో కాలనీలన్నీ బురదమయంగా మారి, నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు నిలిచిన మురుగునీటి వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి.. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నా యి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు. 50 ఏళ్ల చరిత్ర ఉన్న కాలనీపై ఈ స్థాయి వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ దళిత కాలనీలో శాశ్వత డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి సభ్యులు మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్ పార్టీ సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని మల్లేష్, నేమనంది లింగయ్య,నాగటి మహేష్, ఏభూషి సాయిలు , నాగటి నరేష్, నోముల లక్ష్మమ్మ, లింగయ్య పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో ఉర్దూ ఉపాధ్యాయుడిపై దాడిని ఖండించిన కరీంనగర్ ఏఐఎంఐఎం



**కరీంనగర్ మన జనప్రగతి జూన్ 28:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఓ ఉర్దూ ఉపాధ్యాయుడిపై బీజేపీ నాయకుడు దాడి చేసిన ఘటనను కరీంనగర్ ఏఐఎంఐఎం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడిపై దాడి జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధిత ఉపాధ్యాయుడికి న్యాయం జరిగేలా, విద్యార్థుల గౌరవం మరియు విద్యా వ్యవస్థ ప్రతిష్ఠను కాపాడేలా నిందితుడిపై చట్టప్రకారం సాధ్యమైనంత కఠిన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌ను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టౌన్ జనరల్ సెక్రటరీ బర్కత్ అలీ, 61వ డివిజన్ కార్పొరేటర్ అతీఫ్ అతీనా, 65వ డివిజన్ కార్పొరేటర్ మోసిన్ మొహియుద్దీన్, 33వ డివిజన్ జనరల్ సెక్రటరీ అజహర్ దబీర్, ఏఐఎంఐఎం సీనియర్ నాయకుడు ముజీబ్ భాయ్, ఇజాజ్ (ఇస్లాంపురా), యాకూబ్ భాయ్ (సలేహ్‌నగర్ ఏఐఎంఐఎం అధ్యక్షుడు), సుధాకర్, నౌమాన్ అహ్మద్ (65వ డివిజన్ అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే లేదా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, ఇలాంటి ఘటనల్లో నిందితులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174